ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 30 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 3

# పోలీసుల స్పెషల్ డ్రైవ్



2

# ఆహా.. భలే మజా!

## ఐస్ ఆపిల్స్ ఈ తాటి ముంజలు..! వేసవి తాపానికి ఉపశమనం.. ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే



ఎల్లారెడ్డి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే.. అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..తాటికల్లు తెలియనివారుండరు.. వైద్యులు సైతం తాటికల్లుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. దాంతో తాటికల్లుకు ప్రస్తుతం గిరాకీ మరింతగా పెరిగింది. తాటికల్లులో ఖనిజ లవణాలు, విటమిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ శరీరానికి రోగ నిరోధక శక్తిని పెంచేందుకు దోహదం చేస్తాయి.. ఉదయాన్నే పరగడుపున స్వచ్ఛమైన తాటికల్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో మేలని పెద్దలు చెబుతుంటారు. ఇప్పటికే పలు పరిశోధనల్లో కూడా తేలిపోయింది. అయితే, తాటికల్లు మాత్రమే కాదు.. ఇప్పుడు తాటి ముంజల సీజన్ వచ్చేసింది. సమ్మర్ సీజన్ వచ్చిందంటే చాలు తెల్లతెల్లటి తాటి ముంజలు ముత్యపు చిప్పల్లా మెరిసిపోతూ మనకు నోరూరిస్తాయి. చెప్పాలంటే కల్తీలేనివి, స్వచ్ఛమైన పండు ఏదైనా ఉందా అంటే.. అది తాటి ముంజలే అని చెప్పొచ్చు. అందుకే తాటిముంజలకు అంతర్జాతీయంగానూ పేరుంది. 'ఐస్ ఆపిల్స్' గా పిలుస్తారు. తాటి ముంజలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. తాటి ముంజలలో విటమిన్ ఎ, విటమిన్ కె వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి కాలంలో శరీరం చాలా త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. అలాంటి పరిస్థితుల్లో తాటిముంజలు

..మిగతా 2లో



## కాళోజీ పుస్తక గ్రంథాలయం ప్రారంభోత్సవం

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల్ పచ్చల నడుకుడా గ్రామంలో జెడి ఫౌండేషన్ జేడీ లక్ష్మి నారాయణగిరి సహకారంతో అలాగే జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రోత్సాహంతో సొంత గ్రామంలో నూతన కాళోజి పుస్తకాలయం కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి జెడి ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ కవితా రెడ్డి గ్రంథాలయ చైర్మన్ అత్తిరెడ్డి రాజిరెడ్డి వీడీసీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దేశానికి రోల్ మోడల్‌గా భూభారతి చట్టం

### భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం
### తప్పుచేసే అధికారులకు చట్టం ద్వారానే చర్యలు
### లింగంపేట్ సభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



2

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలించిన కమిషనర్



**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ పట్టణంలోని వివిధ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. గెజిటెడ్ ఆఫీసర్లతో ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుంది. అర్హులైన అందరి దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని అన్నారు. వార్డులలో గెజిటెడ్ ఆఫీసర్ మరియు వార్డ్ ఆఫీసర్ సర్వేల ఉండడం జరుగుతుందని తెలిపారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**రెంజల్, ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని బాగేపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బోయి మల్లయ్య అనే లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శానిటేషన్ వర్కర్స్‌కు మెడికల్ క్యాంపు

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి** నిజమబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవికాలం దృష్ట్యా పురపాలక కార్యాలయం నందు మంగళవారం శానిటేషన్ వర్కర్స్ కు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. వేసవికాలం దృష్ట్యా సానిటేషన్ వర్కర్స్ అందరూ తగు జాగ్రత్తలు తీసుకొని పనిచేయాలన్నారు మరియు ఓ ఆర్ ఎస్ పాకెట్లను క్రమం తప్పకుండా నీటిలో కలుపుకొని తాగాలని సూచించారు. వర్కర్స్ కు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. వేసవికాలం ఉన్నందున శానిటేషన్ వర్కర్స్ వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పని చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ పవర్. మెడికల్ సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల స్పెషల్ డ్రైవ్

రుద్రూర్ (ప్రజాజ్యోతి): నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై సాయన్న, పోలీసు సిబ్బంది రుద్రూర్ నుండి కోటగిరి వెళ్లే ప్రధాన రహదారిలో మంగళవారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్న 26 మంది వాహనదారులకు పోలీసులు 5760 రూపాయల జరిమాణాలు విధించారు. సీపీ ఆదేశానుసారం ప్రతిరోజు మండలంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని రుద్రూర్ ఎస్సై సాయన్న వెల్లడించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయన్న తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహా.. భలే మజా!

మొదటి పేజీ తరువాయి...

శరీరాన్ని హైడ్రేట్ గా మారుస్తాయి. డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి తాటి ముంజలను తినాలని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. స్థూలకాయంతో బాధపడేవారు తాటిముంజలను తినాలి. ఈ పండులో క్యాలరీ కంటెంట్ చాలా తక్కువ. తాటి ముంజలు తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయదు, ఎందుకంటే అందులో ఎక్కువ నీరు ఉంటుంది.పొట్ట సమస్యలకు తాటి ముంజలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.. పొట్టను చల్లబరచడంలో చాలా మేలు చేస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను పెంచడం ద్వారా ఎసిడిటీ సమస్యను దూరం చేయడంలో సహాయపడుతుంది. తాటిముంజలు శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తాయి. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. దాంతో రక్తపోటు అదుపులో ఉండి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లివర్ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. తాటి ముంజలు తినడం వలన చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇవి శరీరంలోని హానికర వ్యర్థ పదార్థాలను తొలగించడంలో అద్భుతంగా పని చేస్తుంది. తాటి ముంజలు నిజాంసాగర్



మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి విక్రయించుకోవడానికి ఇతర మండలాలకు వెళుతూ ఉపాధి పొందుతున్నారు. డజన్ రూ. 120, 100 పెట్టి కొనుగోలు చేస్తున్నారు.

# దేశానికి రోల్ మోడల్‌గా భూభారతి చట్టం

**ఎల్లారెడ్డి (లింగంపేట్ )ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కరానికి దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమలులోకి తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన భూభారతి అవగాహన సదస్సులో భాగంగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం పైలట్ మండలంగా ఎంపికైన లింగంపేట మండలం శేట్పల్లి గ్రామంలో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ. దేశంలోని 18 రాష్ట్రాలకు అధికారులను పంపించి అక్కడ అమలయ్యే రెవిన్యూ అంశాలను పరిగణలోకి తీసుకుని భూ భారతి చట్టాన్ని 9 నెలల మేథోమధనం తర్వాత మేధావుల సూచనలు, సలహాలతో అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ చట్టం అమలైతే తమ మెడకు ఎక్కడ చుట్టుకుంటుందోనని నాటి ప్రబుద్ధులు బిల్లు పాస్ కాకుండా చూసారన్నారు.నాటి చట్టానికి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఏమి లేవని, దొరకు ఏది అనిపిస్తే అదే రూల్ అమలు చేసారని విమర్శించారు. భూ భారతి 2020 చట్టం భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రూపొందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్టు తెలిపారు. జిల్లాకు ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సూచన మేరకే లింగంపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. భూభారతి చట్టంపై రాష్ట్రంలోని అన్ని మండలాలలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రేవని అధికారులను పంపించి సాధ్యసాధ్యులను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు. గతంలో అధికారుల చుట్టూ రైతులు తిరిగేవారని, ఇప్పుడే అధికారులే గ్రామాలకు వస్తున్నారని తెలిపారు. ఇప్పటికే లింగంపేట్ మండలంలోని 23 గ్రామాల్లో 20 గ్రామాల్లో తహసీల్దార్ స్థాయి అధికారి వచ్చి సమస్యలు తెలుసుకున్నారని, రెండు రోజుల్లో మిగిలిన గ్రామాలలో సమస్యలు తెలుసుకుంటారని, ఇప్పటికే 3400 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి తహసీల్దార్, ఆర్డీఓ, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిలో



పరిష్కారం దొరుకుతుందని, అవసరం అయితే స్పెషల్ ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేసేలా చట్టంలో పొందుపరచడం జరిగిందన్నారు.
తహసీల్దార్, ఆర్డీఓ, ఏ రెవెన్యూ అధికారి అయినా ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేస్తే రెవిన్యూ పరిధిలోనే సమస్య పరిష్కరిస్తారన్నారు. నాడు విఆర్ఓ, వీఆర్ఏ లు చెప్పినట్టు వినలేదని అర్ధరాత్రి గట్టుమీద వదిలేసారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 10956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులను పది, పదిహేను రోజుల్లోనే నియమిస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో సర్వేయర్ల కొరత ఉందని, రాష్ట్రవ్యాప్తంగా 380 మంది సర్వేయర్ల మాత్రమే ఉన్నారని, కొత్తగా 6 వేల మంది సర్వేయర్లను పెట్టబోతున్నామన్నారు. భవిష్యత్తులో భూముల అమ్మకాల విషయంలో ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ చేసే అంశాన్ని చట్టంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తమ ప్రభుత్వం చేస్తుందని దొరకు కన్నీళ్లు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, రాజీవ్ యువ వికాసం ద్వారా జిల్లాకు మూడు నాలుగు వేల మంది యువతకు 50 వేల నుంచి 5 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇస్తున్నామన్నారు. వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రతి పేదోడి కష్టం తీర్చేలా, హామీలు అమలయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. దేశానికి రోల్ మోడల్ గా ఉండేలా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు.
అధికారులు ఉద్దేశపూర్వకంగా తప్పు చేస్తే భూభారతి చట్టం ద్వారానే చర్యలు తీసుకునేలా చట్టాన్ని రూపొందించామని గుర్తు చేశారు.
ఎమ్మెల్యే మదన్మోహన్రావు మాట్లాడుతూ భూభారతి చట్టం ఎంతోమంది మేధావులు రైతులు ఎన్నో వర్గాల అభిప్రాయాలు ఆలోచనలు మేరకు ఈ చట్టం తయారు చేశారన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులు ప్రజలు ఈ చట్టంపై పూర్తి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో రైతులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం లభిస్తుందన్నారు. సాధ బైనామ దరఖాస్తుల పరిష్కారానికి విచారణ జరిపించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు.
లి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జాయింట్ కలెక్టర్, ఎల్లారెడ్డి అర్డీఓ మన్నె ప్రభాకర్, లింగంపేట్ తహసిల్దార్ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు?

**ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోని వైనం?**
**అధికారుల నిర్లక్ష్యమా ముస్తేదారులకు తొత్తుల..?**
**కామారెడ్డి లో మత్తు వదిలించే మార్గం లేదా..!**
**వార్త రాస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు..?**
**లైసెన్స్ లేని దుకాణాలు ఎన్నో వాటిపై చర్యలు శూన్యం..?**
**ఎక్సైజ్ శాఖకు తెలియకుండానే నడుస్తున్నాయా..?**
**ప్రభుత్వ పాఠశాలకు అతి సమీపంలో, హైవే రోడ్డుకు పక్కన కల్లు దుకాణం**
**పోలీస్ స్టేషన్ లకు అతి సమీపంలో**
**లైసెన్సులు తీసుకోమని ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ శాఖ..?**
**ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోని వైనం?**
**అధికారుల నిర్లక్ష్యమా ముస్తేదారులకు తొత్తుల..?**
**కామారెడ్డి జిల్లావ్యాప్తంగా మత్తు వదిలించే మార్గం లేదా..!**
**వార్త రాస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు..?**
**లైసెన్స్ లేని దుకాణాలు ఎన్నో...?**
**ఎక్సైజ్ శాఖకు తెలియకుండానే నడుస్తున్నాయా..?**
**ప్రభుత్వ పాఠశాలకు అతి సమీపంలో, హైవే రోడ్డుకు పక్కన కల్లు దుకాణం**
**పోలీస్ స్టేషన్ లకు అతి సమీపంలో**
**లైసెన్సులు తీసుకోమని ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ శాఖ..??**
**ప్రజాజ్యోతి కల్తీ కళ్ళు పై ప్రత్యేక కథనం**
**రేపటి సంచికలో నిజానిజాలు ఫోటోల తో సహా ..!**
**వార్త ఆగదు నిజం తాగదు ప్రజాజ్యోతి**



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 29.** కామారెడ్డి జిల్లాలో వ్యాప్తంగా కల్లు కాంపౌండ్ లో విచ్చలవిడిగా కల్తీ మాఫియా పేట్రేగిపోతోంది. ఇట్టి విషయంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం గా నిజాలను వెలికి తీస్తున్న సందర్భం. ఉన్నది ఉన్నట్టుగా వార్త రాస్తే పట్టించుకునే అధికారులే కరువయ్యారు.? ఇంతకీ జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు వాపోతున్నారు. ఇంత జరిగినా పట్టించుకునే అధికారులు కరువయ్యారా లేక ముస్తేదారుల ముసుగులో ఈ కల్తీ మాఫియా అండదండలతో అధికారులు సర్దిమడుగుతున్నారా..? అనే కోణంలో ప్రశ్నిస్తున్న ప్రజలు వాస్తవానికి కోట్ల రూపాయల లో నకిలీ దందా..?

### ముఖ్యంగా ఆ మండల కేంద్రంలో..?

బస్టాండ్ ప్రాంగణంలో కళ్ళు కాంపౌండ్ అంతేగాక పది మీటర్ అ దూరంలో ఆలయం, 100 మీటర్ల దూరంలో ప్రభుత్వ ఆసుపత్రి, గ్రామపంచాయతీ కార్యాలయం, అంతేగాక 50 మీటర్ల దూరంలో పోలీస్ స్టేషన్ ఇంత ఏదోచ్ఛగా ఎవరికి అనుసన్నాలో జరుగుతుంది.అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయానికి వెనకాల పది మీటర్ల దూరంలో కళ్ళు కాంపౌండ్ దాని పక్కనే రైతు వేదిక, ఇదే కార్యాలయానికి గుమ్మం ముందే మరో కల్లు దుకాణం ఇలా ఎందుకు దుకాణాలు ప్రోత్సహిస్తున్నారు. వీరిపై చర్యలు లేవా..? అదేవిధంగా ఆర్ అండ్ బి రోడ్డు కు ఆనుకుని మరో కల్లు దుకాణం దాని పక్కనే ఓ ప్రైవేట్ పాఠశాల ఇంత జరుగుతున్న నిమ్మ గునేరెత్తిన ఎక్సైజ్ శాఖ



### గత పక్షం రోజుల క్రితం..!

ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలలో ఏరులై పారుతున్న కల్తీకల్లు పై ప్రభుత్వం కట్టడి చేసింది అంతేగాక అక్కడ ఉన్న ప్రజలు అవస్థకు గురైంది ప్రభుత్వం యంత్రాంగం హుటాహుటిన పరుగులెచ్చారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఎక్సైజ్ శాఖ మందలించారు. కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని కల్తీకల్లు పై కాంప్రమైజ్ అయ్యేదే లేదు అనే రీతిలో పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా పాలన అధికారులు కూడా గట్టిగానే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కల్లుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్తీ కల్లు ను అరికట్టాలని ఆంక్షలు విధించారు.



### ప్రభుత్వ ఆదాయానికి గండి..?

అధికారకులకు మాత్రం దండిగా అందుతున్నాయా? చుట్టూ వాతావరణం ప్రజల ఇళ్ల మధ్యలో ఈ కళ్ళు దుకాణం నడుపుతున్నారు. కల్లు తాగిన మందుబాబులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆడ మగ అనే వ్యత్యాసం చూపకుండా వయసుతో సంబంధం లేకుండా మందుబాబుల ఆగడాలు రెచ్చిపోతున్నాయి.

### దీనంతటికీ కారణం ఏమిటి..?

ఈ కల్లు కాంపౌండ్ ని ఇక్కడ నుండి ఊరికి దూరాన ఉంచాలి. అదేవిధంగా కల్తీ లేని కళ్ళు అమ్మాలి. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి దుకాణాలను నడిపించాలి. కానీ అలా కాకుండా అధికారుల అండదండలతో రెచ్చిపోయిన కల్తీ మాఫియా కోట్లకు పరిగెత్తుతున్నారు. అదేవిధంగా ఎక్సైజ్ శాఖ నిదురపోతుందా..? కేవలం శాంతి లకు మాత్రమే ప్రెస్ నోట్ రిలీజ్..! తర్వాత అంతా ఉత్తుత్తి.. శాంపిర్ల సేకరణ పై ఆంక్షలు మర్చిపోతారు. ఇప్పటివరకు ఇంత జరుగుతున్న ఏ ఒక్క దుకాణం పైన కూడా కేసు నమోదైన దాఖలాలు లేవు..?

### కారణం ఏమిటి ఎందుకు ఎలా..?

అంతా అధికారుల అండదండ.! ఇంకా చెప్పుకుంటూ పోతే ఎల్లారెడ్డి రాష్ట్ర హైవే రోడ్డు కు సుమారు 100 మీటర్ల దూరంలో కళ్ళు కాంపౌండ్, చుట్టూ ప్రజల నివాసపు ఇల్లు లు, ప్రభుత్వ పాఠశాలకు అతి సమీపంలో విచక్షణ రహితంగా కల్తీకల్లు పక్కనే అమ్మడం వలన నేటి బాలలే రేపటి పౌరులు కాస్త పెడదారి పట్టి చెడు వ్యసనాలకు బానిస అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగ స్పందిస్తారా లేదా..? అని ప్రశ్నిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో పరిధిలోని కల్లు కాంపౌండ్ లో విచ్చలవిడిగా కల్తీ మాఫియా పేట్రేగిపోతోంది. ఇట్టి విషయంపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం గా నిజాలను వెలికి తీస్తున్న సందర్భం. ఉన్నది ఉన్నట్టుగా వార్త రాస్తే పట్టించుకునే అధికారులే కరువయ్యారు.? ఇంతకీ జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు వాపోతున్నారు. ఇంత జరిగినా పట్టించుకునే అధికారులు కరువయ్యారా లేక ముస్తేదారుల ముసుగులో ఈ కల్తీ మాఫియా అండదండలతో అధికారులు సర్దిమడుగుతున్నారా..? అనే కోణంలో ప్రశ్నిస్తున్న ప్రజలు వాస్తవానికి కోట్ల రూపాయల లో నకిలీ దందా..? అధికారకులకు మాత్రం దండిగా..మ్యామ్యాలు? అందుతున్నాయా? చుట్టూ వాతావరణం ప్రజల ఇళ్ల మధ్యలో ఈ కల్లు దుకాణం నడుపుతున్నారు. కల్లు తాగిన మందుబాబులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆడ మగ అనే వ్యత్యాసం చూపకుండా వయసుతో సంబంధం లేకుండా మందుబాబుల ఆగడాలు రెచ్చిపోతున్నాయి.దీనిపై జిల్లా పాలనాధికారి స్పందిస్తారా లేదా వేచి చూడాలి..?

# వంటావార్పుతో పార్ట్ టైం లెక్చరర్ల నిరసన

## ఉద్యోగ భద్రత కల్పించాలి.. మినిమం టైం స్కేల్ ఇవ్వాలి



**కామారెడ్డి, ప్రతినిధి ప్రజా జ్యోతి (ఏప్రిల్ 29)** ఉద్యోగ భద్రత కోరుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణ పార్ట్ టైమ్ లెక్చరర్లు మంగళవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా పార్ట్‌టైమ్ లెక్చరర్లు అందరూ కలిసి వంట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అలసత్వం వహించడం వల్లే తాము రోడ్డుపై వంట చేసుకొని తినే పరిస్థితికి కారణమైందని వారు ఆరోపించారు. ఇకనైనా తమ ఆకలి ఆర్తనాధాలను విని వెంటనే తమకు తగిన న్యాయం చేయాలని అన్నారు. జిఓ నెం.21ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి జారీ చేసిన జీవో నెం. 21 లో తమకు వెయిటేజీ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తక్కువ వేతనాలతో, ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా తాము గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇకనైనా తమ సర్వీసులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా మినిమం టైం స్కేల్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం క్యాంపస్ లోని టీచింగ్, నాన్ టీచింగ్ వారు కలిసి భోజనాలు చేసి పార్ట్ టైం లెక్చరర్లకు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 29( ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు గ్రామానికి చెందిన ఎండి బాబా(37) ఆత్మకూరు గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాలుగా మల్టీపర్పస్ వర్కర్ గా వృత్తిని నిర్వహిస్తున్నాడని ,విధుల్లో భాగంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్లను నడుపుతూ వీధి దీపాల నిర్వహణ చూస్తుండేవాడు.కాగా మంగళవారం గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయడం కోసం గ్రామంలో గల విద్యుత్ నియంత్రికల ఫీజులను తొలగించి సుమారు 40 బల్బులను స్థంబాలను అమర్చారని చివరగా చిన్న ఆత్మకూరు గ్రామంలో గల డిటిఆర్ వద్ద బల్బును ఏర్పాటు చేసే క్రమంలో 11 కేవీ వైర్లపై తాకడంతో విద్యుత్ ప్రసరణ జరిగి పడిపోయాడని వైద్యం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య సబిరా బేగం కుమారుడు అశ్వక్ ఉన్నట్లు తెలిపారు.